



కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు:ఎమ్మెల్యే

భవానీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

గౌతంనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీత

నేరేడ్‌మెట్, జూన్ 30: క్రీడలు మానసికి ఉల్లాసాన్ని కలిగిస్తాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ సంక్షేమ సంఘం కార్యాలయంలోని క్రీడాకారులకు ఆటవస్తువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి అమ్మ వారిని దర్శించుకుని సాయినగర్‌లో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. భవానీనగర్‌లో వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీలీల, శ్రీరామ్, లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, బైరు అనిల్, మల్లేష్‌యాదవ్, కిట్టు, నాగేష్‌గౌడ్, నర్సింగ్, నర్సింగ్‌రావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ వెంకన్నకు ఎమ్మెల్యే పరామర్శ

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేఏసీ వెంకన్న అనారోగ్యంతో బాదపడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స అందుకుంటున్నాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వెంటనే దవాఖానకు వెళ్లి జేఏసీ వెంకన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా జేఏసీ వెంకన్నకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు కొరారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని దేవుళ్లను కోరుకుంటున్నట్లు తెలిపారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

నాచారం డివిజన్ ఇందిరానగర్‌లో భూగర్భడ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న నాచారం భవానీనగర్ కాలనీవాసులు

రామంతాపూర్, జూన్ 30: ఉప్పల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాచారం డివిజన్‌లోని ఇందిరానగర్ చర్చి, మజీద్ గల్లీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంబించారు.డ్రైనేజీ, తాగునీటిసమస్యలు ఎక్కడ తలెత్తిన వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం చేపడుతున్న డ్రైనేజీ పనులు పూర్తైతే ఈ సమస్య ఉండదన్నారు. త్వరలో సీసీ రోడ్లు వేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ వాసులు,జలమండలి మేనేజర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నాచారం భవానీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆదివారం కలిసి వినతి పత్రం సమర్పించారు. కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ చిన్నదిగా ఉందనివీధినంబర్ 3,4,5 వీధుల్లో పెద్ద పైప్‌లైన్ వేయాలన్నారు.అదే కాలనీలో రోడ్లు పాడైపోవడం వల్ల కొత్త రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు.భవానీనగర్ మెయిన్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద ప్రత్యేకంగా సీసీ రోడ్డు వేయాలన్నారు. కమ్యునిటీహాల్‌పై ప్లోర్ నిర్మించాలన్నారు. భవానీనగర్‌లో 75 గజాల ఖాళీ స్థలం ఉందని మహిళా భవన నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డితో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్

మల్కాజిగిరి, జూన్ 30: విదేశాలోల చదువుకుంటున్న బ్రాహ్మణ విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బ్రాహ్మణ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విదేశీవిద్యా పథకంలో స్కాలర్‌షిప్‌ను పొంది అక్కడ చదువుతున్న విద్యార్థులకు సమయానికి స్కాలర్‌షిప్ అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే విదేశీ చదువుల కోసం ఎంపికైన బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలని అన్నారు. బ్రాహ్మణ సంఘం ద్వారా జాబ్ మేళా, కార్తీక వన సమారాధన, విహావా పరిచయ వేదికలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్, రామకృష్ణ, పర్వత వర్ధిని, భారతి, శ్రీనివాసరావు, వై శ్రీనివాస్‌రావు, చంద్రమౌలి, నాగరాజు, రఘునందన్, కుల్కర్ణి, లోక ఈశ్వర్, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు

కట్టమైసమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న నేతలు

మేడ్చల్, జూన్ 30: మేడ్చల్‌లో పెద్ద చెరువు కట్టపై కొలువై ఉన్న మైసమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం పండుగ నిర్వహణ కార్యక్రమాలను ప్రారంభించారు. శనివారం రాత్రి వరకు ఘటం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ వర్గాల మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొని, అమ్మవారికి సమర్పించారు. గావు పట్టడం, రంగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని పాలకవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కట్ట మైసమ్మ బోనాల పండుగ సందర్భంగా జంతువును బలి ఇవ్వాలని నిర్ణయించినట్టు తెల్సింది. జంతుబలి విషయమై సీఐ సత్యనారాయణను సంప్రదించగా జంతుబలికి ఏర్పాట్లు జరగలేదు.మేము అడ్డుకోలేదని తెలిపారు. ఇది అవాస్తవ సమాచారం అన్నారు. కట్ట మైసమ్మ జాతర సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తులో భాగంగా విధులు నిర్వహించారని చెప్పారు.

గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలి

జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు హాజరైన విద్యార్థులు

శామీర్‌పేట, జూన్ 30 : గ్రామీణ విద్యార్థుల్లో మంచి క్రీడా నైపుణ్యం దాగి ఉంటుందని వారికి సానపెట్టి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దవచ్చునని మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కూరపాటి రాజశేఖర్ అన్నారు. తూంకుంటలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో ఆదివారం మేడ్చల్ జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి అండర్ 8, 10, 12 విభాగాల్లో బాల బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 8, 10, 12 విభాగాల్లో 50 మీటర్ల, 100 మీటర్లు, 300 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. మేడ్చల్ జిల్లా జట్టు తరపున క్రీడాకారులు ఈనెల7న హైరాబాద్‌లో పుల్లెల గోపిచంద్ అకాడమి అథ్లెటిక్స్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు అశోక్‌కుమార్, దయాల్, శేఖర్, సురేందర్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

కొండాపూర్,జూన్ 30 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివా రం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారుల భరతనాట్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆర్‌కేఎస్ కళా నిలయం గురువులు సుందరి రవి చంద్ర శిష్య బృందం నృత్యాంజలి, గజానన యుతం, అలరిపు, పంచముఖి కౌతం, శబ్ధం, వర్ణం, నర్సింహ కౌతం, భో శంభో, గోవర్ధన గిరిధారి, తక్కువేమి మనకు, అంబా శాంభవి, కళింగ తిల్లాన అంశాలను నివేదిత, పావని, శ్రేయ, వరుని, ప్రవళిక, కిర్మణయి, ఆద్విక, హాసిని, నిధి, అగర్త, గోద్విజ భరతనాట్య రూపకంలో నర్తించి ఆకట్టుకున్నారు.

తడి,పొడి చెత్తను వేరు చేయాలి

నవదుర్గకాలనీ వాసులతో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్,జూన్ 30: మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఆయన పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నవదుర్గ కాలనీలో మొక్కలు నాటడడం, ఆట వస్తువుల ఏర్పాటు,ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలను 15 రోజుల్లో కల్పిస్తామని అన్నారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు.కాలనీల ప్రజలు తడి,పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి ప్రతి రోజూ అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్ సొంతం

జవహర్‌నగర్, జూన్ 30: క్రీడల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్ సొంతమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో మాస్టర్ నరేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో తైక్వాండో మార్షల్‌ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సాయికుమార్, రోజాశ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణ పనులు ప్రారంభం

భవన నిర్మాణ పనుల ప్రారంభంలో పాల్గొన్న కౌన్సిలర్ లావణ్యశ్రీనివాస్

మేడ్చల్‌క లెక్టరేట్, జూన్ 30: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 3లో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టి సామాజిక భవన నిర్మాణానికి ఆదివారం కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ భవన నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు రమణరావు, కుమార్ చారి, నాయకులు సాయిగౌడ్, అశోక్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి, రమేశ్, ఎల్లయ్య, సుమంత్, నర్సింహ పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు సమయం కేటాయించాలి

5కే రన్‌లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 30: ఆరోగ్య పరిరక్షణకు సమయాన్ని కేటాయించాలని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారంలో టైగర్ కబ్స్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ, ఆత్మ రక్షణ జీవితంలో ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఇందుకోసం నిరంతర సాధన అవసరం అన్నారు. 5కే రన్ ద్వారా ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కల్పించడం హర్షణీయమని నిర్వాహకులను అభినందించారు. 5కే రన్ సత్యనారాయణ కాలనీ నుంచి బండ్లగూడ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన క్రీడాకారులు, తైక్వాండో సాధకులు పాల్గొన్నారు.

రామంతాపూర్ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బుర్రరాజేశ్వర్

బుర్రరాజేశ్వర్

రామంతాపూర్,జూన్ 30: రామంతాపూర్ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బుర్రరాజేశ్వర్‌ను ఆదివారం మహంకాళి ఆలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ పూర్తి స్థాయి కమిటీని వచ్చే ఆదివారం ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు లలిత

రామంతాపూర్,జూన్ 30: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఉప్పల్ డీవైఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు ముషం కిరణ్,ఐద్వా ఉప్పల్ కార్యదర్శి జే. లలితా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ సబ్సిడీ,ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలన్నారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వాలన్నారు. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మిగిలిన డబుల్ బెడ్ రూంలను పేదలకు ఇవ్వాలన్నారు.



టీ 20 ట్రోఫీని కైవసం చేసుకున్న హైదరాబాద్ జట్టు

టీ 20 కప్‌తో హైదరాబాద్ క్రికెట్ వెటరన్స్ క్రీడాకారులు

నేరేడ్‌మెట్, జూన్ 30: హైదరాబాద్ విన్సెంటి ఫెరారి టీ 20 క్రికెట్ ట్రోఫీని హైదరాబాద్ వెటరన్స్ జట్టు కైవసం చేసుకుంది. ఆదివారం అనంతపురంలో ఆర్‌డీటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నీలో అనంతపురం వెటరన్ జట్టు 20 ఓవర్లలలో 81రన్స్ చేసింది. అనంతరం బరిలోకి దిగిన హైదరాబాద్ వెటరన్ జట్టు కేవలం 10ఓవర్లలోనే 84రన్స్ చేసి విన్సెంట్ ఫెరారీ ట్రోఫీని కైవసం చేసుకుంది. బెస్ట్ బ్యాట్స్‌మెన్ దామోదర్ 38 రన్స్ చేసి జట్టును విజయ పథంలో ఉంచాడు. బెస్ట్ బౌలర్ సాయిచంద్, బెస్ట్ కీపర్‌గా నితీష్‌రెడ్డి అని జట్టు కెప్టెన్ వినోద్ తెలిపారు. అనంతరం గెలుపొందిన హైదరాబాద్ జట్టుకు స్థానిక ప్రజా ప్రతినిధులు బహుమతులను అందజేశారు.

కమ్యునిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు


మంజూరు పత్రాలను కాలనీ అధ్యక్షునికి అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి.

రామంతాపూర్,జూన్ 30: ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్ హిల్స్‌కాలనీ కమ్యునిటీహాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మందమూల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిధులు మంజూరు పత్రాలను కాలనీ వాసులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వేల్ఫేర్ అధ్యక్షులు అబ్బయ్య, నవీన్ యాదవ్, కుమార్,సుధాకర్ యాదవ్, సత్యనారాయణ, రాంచందర్,సుధాకర్‌రెడ్డి, యాదగిరి,రాజు,విజయ్,అంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నర్ల సురేశ్‌కు 'సేవారత్న' అవార్డు

సురేష్‌కు సేవా రత్న అవార్డును ప్రదానం చేస్తున్న మురళీమోహన్

మల్కాజిగిరి, జూన్ 30: సమాజ సేవలకు గుర్తింపు ఉంటుందని పినాకిని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కే మురళీమోహన్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి ద్వారా 2001నుంచి సేవా కార్యక్రమాలు, ఆధ్మాత్మిక సేవలకుగాను వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్‌కు 'సేవా రత్న' అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా రత్న లయన్ ఎస్పీ భారతి, దైవజ్ఞ శర్మ, బూర్గుల మధుసూదన్ రావు, రిటైర్డ్ జడ్జి చంద్రమహేష్, ప్రముఖ సినీ దర్శకులు ఎస్ వేణుగోపాల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.